తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం,27.04.2024
పేజీలు : 08

# ఇటలీ నేషనల్ కాంగ్రెస్

**ఐఎన్‌సీ అంటే అదే.. • బీజేపీ అంటే భారతీయ ఆత్మ**

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ ఆస్తుల్లో 55 శాతం గుంజుకోవడం ఖాయం**

**కేసీఆర్ తెలంగాణ ఆత్మ కాదు.. • రాష్ట్రానికి పట్టిన శని**

**దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నది మోదీ ప్రభుత్వమే**

**అంబేద్కర్ ను అవమానించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పండి**

**మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దుచేసి తీరుతాం**

**మానకొండూరు 'దళిత సమ్మేళనం'లో బండి సంజయ్**

**మానకొండూరు, ఆర్ సి, (జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఐఎన్ సీ అంటే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటోషోడు స్థాపించారని చెప్పారు. అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. "బ్రిటీష్ పార్టీని ఇటలీ నేత ఏలుతున్నరని.... పేరులోనే భారతీయతను సంతరించుకున్న పార్టీ బీజేపీ. ఈ దేశ ముద్దుబిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ. మరి కాంగ్రెస్ లో భారతీయత ఎక్కడుంది?"అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూప్ అని... మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే.. పేదలు సహా ఎవరు చనిపోయినా... వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని హెచ్చరించారు.. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంచార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని స్పష్టం చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష అని చెప్పిన బండి సంజయ్.. ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే... దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్ ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మానకొండూరులో నిర్వహించిన 'దళిత సమ్మేళనం'కు బండి సంజయ్ తోపాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సురేష్, శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ , మానకొండూరు భాజపా మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత సమ్మేళనంలో బండి సంజయ్ మాట్లాడుతూ 57 ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీ ఏనాడూ దళితుల అభ్యున్నతికి కృషి చేయలేదన్నారు. ఎన్నికలప్పుడే తప్ప ఏనాడూ దళితులను పట్టించుకోని మోసపూరిత

మిగతా 2లో..





# పారమితలో ఎడ్‌టాక్స్

**విద్యార్థుల అద్భుత ప్రదర్శన**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 26 (జనంసాక్షి)** అంతర్జాతీయ స్థాయిలో అమెరికా వారు నిర్వహించే ప్రతిష్టాత్మక మైన ఎడ్ టాక్స్ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని స్థానిక కరీంనగర్ మైత్రి కన్వెన్షన్ వేదికగా శుక్రవారం రోజున పారమిత ఎడ్ టాక్స్ కార్యక్రమంలో పారమిత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ తరగతికి చెందిన పెంచాల మాన్వి లైఫ్ స్కిల్స్ అనే అంశం పై, రసపల్లి హదస్సది త్రి యూనిక్ నెస్ అనే అంశం పై, 6వ తరగతికి చెందిన సిమ్రా అఫ్ షీన్ ఇంపాక్ట్ ఆఫ్ సోషియల్ మీడియా ఆన్ హ్యూమన్ బీయింగ్స్ అనే అంశం పై , 7వ తరగతికి చెందిన సయ్యద్ జక్వాన్ హుస్సేన్ ప్లాట్యూస్ ఆఫ్ లాటెంట్ పొటెన్షియల్ అనే అంశం పై , తోట హర్షిత్ ఏషియాంట్ ఇండియా ఆజ్ మోడ్రెన్ ఇండియా అనే అంశం పై , చీరాల లాలిత్య క్రిష్ణ ప్రణవి పర్సనల్ ఐడెంటిటీ అనే అంశం పై తమ అద్భుతమైన ప్రసంగాలతో శ్రోతల్లో ఆలోచనా దృక్పథాన్ని పెంచారు. ఈ కార్యక్రమం 5, 6, 7 తరగతులకు చెందిన విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను, ప్రతిభను వెలికితీయడం కోసం

మిగతా 2లో..



# వెలిచాలను ఆశీర్వదించండి

**భారీ మెజారిటీతో గెలిపించండి:మంత్రి పొన్నం ప్రభాకర్**

**సైదాపూర్ ఏప్రిల్ 26 (జనంసాక్షి):** సైదాపూర్ మండలంలో కేంద్రంలో ని ఎన్నికల ప్రచారంలో చేతి గుర్తుకు ఓటు వేసి రాజేంద్రరావును భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే రాజేందర్ రావు నీ గెలిపించలని ఆయన కోరారు. స్వతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ హిందువులకు ఎప్పుడైనా అన్యాయం చేసిందా అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె అదానీ అంబానీలకు ఇచ్చిన ఆస్తులు గుంజుకొని పేదలకు పంచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని,వచ్చే వానాకాలం పంట లోపు వరికి బోనస్ ఇస్తామన్నారు.బీఆర్ఎస్ పిల్లి శాపనార్థాలు పెడుతుందని,మా మేనిఫెస్టో లో చెప్పిన విధంగా సంవత్సరానికి 12 వేలు ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆటో కార్మికులకు ఇస్తామన్నారు.మీ ఆశీర్వాదం తో ఎమ్మెల్యే అయ్యాను,మంత్రి అయ్యానని అన్నారు.రాజేందర్ రావు నీ పార్లమెంట్ కి పంపించాలన్నారు.ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తామని,హరీష్ రావు రాజీనామా తో సిద్ధంగా ఉండు అగ్గిపెట్టె లాగా రాజకీయం చేయకన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి రాజేందర్రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్, పుట్టపల్లి కిష్టయ్య, సారబుడ్ల రాజిరెడ్డి,కొండల్ రెడ్డి చిన్న వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి



**జిల్లా కలెక్టర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని యెన్.ఐ.సి. కేంద్రంలో జుక్కల్, యెల్లారెడ్డి, కామారెడ్డి నియోజక వర్గాలతో పాటు బాన్సువాడ నియోజక వర్గంలోని మూడు మండలాలో ఏర్పాటు చేస్తున్న 913 పోలింగ్ కేంద్రాలకు గాను ఎన్నికల

మిగతా 2లో..

# నకిలీ ధ్రువపత్రాలతో మోసం



**ఇద్దరు నిందితుల అరెస్టు..**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 26 (జనం సాక్షి)** నకిలీ ధృవపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకు అరెస్ట్ అయి జైలులో ఉన్న నిందితులిద్దరైన మూల తిరుమల రెడ్డి , లంక శేఖర్ లను కోర్ట్ ద్వారా 24 గంటల పోలీస్ కస్టడీకి తీసుకున్న రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ వారి ఇళ్లల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నారు. నకిలీ ధృవపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకు గాను బాధితుడు కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల రాజయ్య (54),

మిగతా 2లో..

## లంక శేఖర్‌పై రౌడీ షీట్

ఓపెన్ చేసిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎ.ప్రదీప్ కుమార్

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి)** కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 03 కి చెందిన లంక శేఖర్ (52) పై శుక్రవారంనాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు రౌడీ షీట్ ఓపెన్ చేశామని ఇన్స్పెక్టర్ ఎ.ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వరుస నేరాలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలుగచేస్తూ ప్రజల శాంతికి భంగం

మిగతా 2లో..



## లంక శేఖర్‌పై రౌడీ షీట్

కలిగించడమే కాకుండా, బెదిరింపులకు గురిచేసి భూఆక్రమణలకు పాల్పడుతున్నాడని రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ప్రతిపాదన మేరకు కరీంనగర్ రూరల్ ఏసీపీ అనుమతించగా రౌడీ షీట్ ఓపెన్ చేసి అతని కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఇప్పటి వరకు నాలుగు కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

**కరీంనగర్ లో పోలీసుల విస్తృత తనిఖీలు**

లోకసభ ఎన్నికలు సమీపిస్తున్నందున పోలీసులు మరింత పటిష్ట చర్యలు చేపడుతున్నారు. అక్రమంగా డబ్బు , మద్యం , గంజాయి , ఇతర పంపిణీ వస్తువుల రవాణా అడ్డుకునేందుకు కరీంనగర్ లోని బస్ స్టాండ్ , రైల్వే స్టేషన్, వాహన తనిఖీలు ఇతర రద్దీ ప్రదేశాల్లో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ ఆకస్మిక తనీఖీలు నిర్వహిస్తామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నియమావళికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడి పట్టుబడ్డ వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు చేపట్టామన్నారు.


## కుర్నాపల్లి, మంగల్ పాడ్ గ్రామాలలో బిజెపి ప్రచారం

**ఎడపల్లి, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కు మద్ధతుగా శుక్రవారం ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి, మంగళ్ పాడ్ గ్రామాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లడంతో పాటు ఉపాధి హామీ కార్మికుల దగ్గరకు వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూరెల్ల శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, ప్రధాన కార్యదర్శులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ సర్కారులోనే ప్రతీ ఒక్కరికి న్యాయం

**డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

ఎడపల్లి(జనంసాక్షి):ఎడపల్లి మండలం కుర్నాపల్లి, మంగల్ పాడు గ్రామాలలో శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఉపాధి హామీ కూలీల వద్దకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, మండల నాయకులు పులి శ్రీనివాస్ రావ్, బిల్లా రామ్మోహన్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపుకై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అమలు చేశారని మిగతా పథకాలు కూడా పార్లమెంట్ ఎన్నికల అనంతరం తప్పకుండా అమలు చేస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పెద్దదిక్కని, ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజార్టీతో జీవన్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రుచిష్ట అనే విద్యార్థినికి ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గాను 468 సాధించినందుకు వారి ఇంటికి వెళ్లి బాలికను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. జడ్పీ వైస్ చైర్ పర్సన్ మానిక రజిత యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగం, నాయకులు ఎల్లయ్య యాదవ్, భాస్కర్ రెడ్డి, హనుమంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఇటలీ నేషనల్ కాంగ్రెస్

పార్టీ కాంగ్రెస్ అని అన్నారుతెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కేసీఆర్ దళితులను మోసం చేశారని ధ్వజమెత్తారు . మాట ఇస్తే తల నరుక్కుంటానే తప్ప మాట తప్పనన్న కేసీఆర్ ఎన్నడైనా మాట మీద నిలబడ్డారా? అని ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఓట్లు దండుకుని చివరకు అభివృద్ధి పేరుతో దళితుల భూములనే గుంజుకున్న చోర్ కేసీఆర్ అని విరుచుక ుపడ్డారు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కూడా హాజరు కాలేదని , అహంకార స్వభావి అని విమర్శించారు ఆనాడు కనీసం దళిత సంఘాలు కేసీ ఆర్ ను నిలదీయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్త పరిచారు.అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ భారతీయ జనతాపార్టేనని తేల్చి చెప్పారు.రాజ్యాంగాన్ని మారుస్తామని ఏ ఫాల్తుగాడు అన్నా సహించేది లేదని హెచ్చరించారు. అందుకే కేసీఆర్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని విమర్శించారు.ఇందిర అభయ హస్తం పేరుతో ఎన్నికల మేనిఫెస్టోలో ఒక్కో ఎస్సీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం చేస్తాం.. ఇందిరమ్మ పథకం పేరుతో ఇంటి జాగా, రూ.6 లక్షల సాయం చేస్తాం' అని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు . బీజేపీ ఏనాడూ హామీ ఇవ్వకపోయినా దళితుడు రామ్ నాథ్ కోవింద్ ను, గిరిజన ఆదివాసీ పేద మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.అంతకుముందు 57 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఏనాడైనా దళితులను రాష్ట్రపతి చేసిందా? పెద్ద ఎత్తున దళితులకు కేబినెట్ లో చోటు కల్పించిందా? సమాధానం చెప్పాలని సమావేశం సాక్షిగా నిలదీశారు. తెలంగాణ అంటేనే కేసీఆర్ అట. తెలంగాణ కోసమే పుట్టిండట. ఆయన గుండెనిండా తెలంగాణ ప్రజలే ఉన్నరట... సిగ్గుండాలే.. అధికారంలో ఉన్నన్నాళ్లు తెలంగాణ ప్రజలను రాచిరంపాన పెట్టినవ్. ఉద్యోగాలడితే నిరుద్యోగులపై లాఠీ ఛార్జీ చేయించి జైల్లో పెట్టించినవ్. పేపర్ లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగులను రోడ్డున పడేసినవ్. రైతులు వడ్ల కల్లాలపై గుండె పగిలి చస్తుంటే కనికరించని కఠినాత్ముడివి. వానలతో పంట నష్టపోతే పైసా చేయని దుర్మార్గుడివి. మద్యాన్ని ఏరులై పారించి మహిళల పుస్తెల తాడు తెంచిన నీచుడివి... నువ్వు తెలంగాణ ఆత్మవా?... తెలంగాణకు పట్టిన శనివి. అందుకే కర్రు కాల్చి వాత పెట్టినా నీకు సిగ్గు రాలేదని ఘాటుగా విమర్శనాస్త్రాలు స్పందించారు. నేను ప్రజల కోసం చేసిన పోరాటాలేమిటో... వాళ్లు చేసిన పోరాటాలేమిటో బేరీజు వేయండని సభాముఖంగా కోరారు. ఎవరికి ఓటేస్తే మీ ఓటుకు విలువ ఉంటుందో వారికే ఓటేయండి.. నన్ను ఓడించేందుకు ఇద్దరు పార్టీలు ఒక్కటైనయ్. కేసీఆర్ కూడా 5 రోజులు కరీంనగర్ కు వచ్చి నన్ను ఓడగొట్టడానికి కుట్ర చేస్తున్నరు. అట్లాంటోడి మాటలు నమ్మితే అథోగతేనన్నారు.మళ్ల, మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి తీరుతాం.. కమలం పువ్వుపై ఓటేసి మోదీని బలపర్చండి. బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అక్రమ లేఅవుట్లపై సీఎంకు ఫిర్యాదు చేస్తా

**మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి**

**జమ్మికుంట, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా లోని హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను, దళితులభూములను కబ్జా చేసి అక్రమ లేఅవుట్స్ చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై వీరికి సహకరిస్తున్న అధికారులపై ప్రజాప్రతినిధులపై సమగ్ర విచారణ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి కి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తుమ్మేటి సమ్మిరెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ,జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలోని రియల్ ఎస్టేట్ దళారులు అమాయక రైతుల యొక్క వ్యవసాయ భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి వారికి ముందుగా కొంత నగదును భయానాగా ఇచ్చి అగ్రిమెంట్ చేయించుకుని వాటికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా నిబంధనలకు తుంగలో తొక్కి అక్రమంగా లేఅవుట్లు చేసి అధిక ధరలకు విక్రయించుకుని సొమ్ము చేసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అలాంటి వారికి అధికారులు సహకరిస్తున్నారని ఇకపై ఉపేక్షించేది



లేదని వారికి సహకరిస్తున్నటువంటి మున్సిపాలిటీ అధికారులు కానీ, పోలీసు అధికారులు కానీ ఏ పార్టీ రాజకీయ నాయకులైన ఎవరైనా కావచ్చు ఇకనైనా వారి పద్ధతులు మార్చుకొని ప్రభుత్వ నిబంధనలకు లోబడి పని చేయాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వారికి శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో అవినీతికి అక్రమాలకు చోటు ఉండదని తప్పులు చేసే వారు ఎలాంటి వారినైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపేక్షిం చరని తెలిపారు .మున్సిపాలిటీల పరిధిలోని అక్రమ లేఅవుట్లపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా హద్దు రాళ్లను తొలగించి ఆ తదుపరి వారి వద్ద నుండి డబ్బులు దండుకుని వదిలేస్తున్నారని ఇది గత కొన్ని సంవత్సరాల నుండి ఆనవాయితీగా జరుగుతున్న తతంగం అని అన్నారు. హుజురాబాద్ , జమ్మికుంట పరిధిలో ఒకటి, రెండు మినహా ని బంధనల ప్రకారం ఏ ఒక్క వెంచర్ లేదని అన్నారు. అప్పటి రాజకీయ పార్టీలు వేరు ఇప్పటి ప్రభుత్వం వేరు ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ వెంచర్లను తొలగించి ప్రభుత్వానికి సహకరించాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తా ఆశీర్వదించండి

**స్వతంత్ర అభ్యర్థి గడ్డం మారుతి**

**మంథని(జనంసాక్షి) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి గడ్డం మారుతి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల మైనార్టీ సంక్షేమం కోసం పాటుపడతానని, పెద్దపల్లి పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాల ప్రజలు ఆశీర్వదించి వచ్చే పార్లమెంటులో గెలిపించాలని ఆయన కోరారు.



## ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరం చేయాలి

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య**

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 26, (జనంసాక్షి): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ఉధృతం చేయాలని, ఓటర్లతో నేరుగా మాట్లాడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కృషి చేయాలని ముఖ్య కార్యకర్తలకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ 6 గ్యారంటీలపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు రాజు నాయక్, పట్టణ శాఖ అధ్యక్షులు చెన్నిబాబు, గుడ్ల శ్రీను, బండారి బాల్‌రెడ్డి , మేడిపల్లి దేవానందం, గుండాడి రామ్‌రెడ్డి, మహేందర్, మేడిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పారమితలో ఎడ్‌టాక్స్

ఎడ్ టాక్స్ అనే కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రముఖులు అభినందించారు. ఇట్టి కార్య క్రమంలో పాల్గొన్న విధ్యార్థులను పారమిత పాఠశాలల అదినేత డా. ఇ.ప్రసాదరావు, ఎస్ఆర్ఆర్ డీగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె. రామక్రిష్ణ , ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల పాధ్యాయుడు డా. నిఖిల్, కిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. హరిప్రసాద్, విట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. మురళి , వాగేశ్వరి కళాశాల ప్రిన్సిపల్ డా.వి. రామచందర్ రావు, మానకొండూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఎస్టియు జనరల్ సెక్రటరీ , ప్రధానోపాధ్యాయులు కె. రవీంద్ర చారి, డిస్ట్రిక్ట్ సైన్స్ కోఆర్డినేటర్ ఆనంతాచారి, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, రితేష్ మెహత, శ్రీకర్, శర్మిష్ట, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నకిలీ ధ్రువపత్రాలతో మోసం

తండ్రి బక్కయ్య, పవర్ లూమ్ నందు కార్మికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు, నలు గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అందులో ఇద్దరిని ఎ1, ఎ2 గా ఉన్న కరీంనగర్ తీగలగుట్టపల్లి కి చెందిన మూల తిరుమలరెడ్డి (53), కరీంనగర్ విద్యారణ్యపురి కాలనీ రోడ్ నం. 3 కి చెందిన లంక శేఖర్ (52) లను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఎ.ప్రదీప్ కుమార్ నిందితులిద్దరినీ కరీంనగర్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే కేసుకు సంబందించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను నిందితులిద్దరని కోర్టు అనుమతి ద్వారా పోలీస్ కస్టడీకి తీసుకున్న రూరల్ ఇన్స్పెక్టర్ ఎ.ప్రదీప్ కుమార్ శుక్రవారం రోజు వారి ఇళ్లల్లో సోదాలు జరిపి కేసుకు సంబందించిన పలు కీలక డాక్యూమెంట్లను స్వాధీన పరుచుకున్నారు.

## రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

కమిషన్ రూపొందించిన ఆన్ లైన్ సాఫ్ట్ వెర్ ద్వారా 20 శాతం అదనంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇద్దరు పోలింగ్ సిబ్బందితో 1,093 బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాలకు కేటాయించామన్నారు. అదేవిధంగా 30 శాతం అదనంగా మొదటి విడత 85 మంది మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా వర్చువల్ విధానంలో సంగారెడ్డిలో ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ఉన్న ఎన్నికల సాధారణ పరిశిలకులు గోపాల్ జి తివారి సమక్షంలో పారదర్శకంగా నిర్వహించామని, వారు నిశితంగా పరిశిలించారని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, దివ్యాంగులచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాలకు కూడా పోలింగ్ సిబ్బందిని కేటాయిచామని కలెక్టర్ తెలిపారు. 4,388 మంది పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేస్తున్నామని సాధారణ పరిశీలకులకు తెలిపారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ రాజారామ్, మ్యాన్ పవర్ నోడల్ అధికారి వరద రెడ్డి, రాష్ట్ర యెన్.ఐ.సి. అధికారి రవి, లజి యెన్.ఐ.సి అధికారి శ్రీకాంత్, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ..అధికారి రూటు.. పనికి తగ్గ రేటు..



## ప్రత్యేకంగా కలిస్తేనే పని.. లేకుంటే నహి..

## అధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

**ఆర్మూర్, ఏప్రిల్ 26 ( జనంసాక్షి):** ఇతర జిల్లాల తాసిల్దార్ కు బాధ్యతను అప్పగించడమే తప్పయిందా..తాను నిర్వర్తించే విధులకు రేటును కట్టాడా.. ఆ అధికారి నిర్వాకం ప్రజలను ముక్కున వేలేసుకునేలా చేస్తుంది.ఆలూర్ మండల కేంద్రంలో రెండేళ్ల కిందట తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు అయింది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ఇతర జిల్లాల తహసిల్దార్ కు బాధ్యత అప్పగించారు.ఈ కార్యాలయంలోని అధికారి ఏ పని కావాలన్నా ఒక రేటు నిర్ణయించినట్లు తెలిసింది. పనికి తగ్గ రేటు చెల్లిస్తే సత్వరం పని చేస్తాడనే పేరు ఉంది.ఇది తెలియని సామాన్య ప్రజలు నేరుగా వెళ్లి పనుల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకుంటే తీవ్ర జాప్యం జరుగుతున్నాయి.ఇటీవల ఆలూర్ మండలం దేగాం గ్రామానికి చెందిన గడ్డం గంగారెడ్డి మృతి చెందాడు.యూఎస్, ఆస్ట్రేలియాలో ఉన్న అతని కుమారులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం శ్రీధర్ రెడ్డిలు స్వగ్రామానికి వచ్చారు.తండ్రికి చెందిన 4 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇది కాక మరికొంత భూమిని వారి భార్యల పేరా గిఫ్ట్ డిడ్ చేసుకోవడానికి ఈనెల 20న స్లాట్ బుకింగ్ చేసుకున్నారు. 20వ తేదీన ఉదయం 10:30 కు స్లాట్ బుక్ ఉన్నందున శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డిలు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి అధికారిని కలిశారు. అయితే పత్రాలన్నీ పరిశీలించి గిఫ్ట్ డిడ్ చేయాల్సిన అధికారి కోపంతో ఏ విధంగా మీరు స్లాట్ బుక్ చేసుకున్నారని ప్రశ్నించారు.తనను ప్రత్యేకంగా కలిసిన తర్వాతనే స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. స్లాట్ బుక్ చేసుకున్న మీసేవ నిర్వాహకులకు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. తాను ఎన్నికల బిజీలో ఉన్నానని వెయిట్ చేయమని తమను బయటికి పంపించారన్నారు.అయితే ఆ అధికారి కార్యాలయంలో ఖాళీగానే కూర్చున్నాడన్నారు. చివరికి ఆ అధికారి రూ. 25 వేలు ఇస్తేనే గిఫ్ట్ డిడ్ చేస్తానని చెప్పడంతో తాము విదేశాలకు వెళ్లవలసి ఉన్నందున రూ. 6 వేలు డబ్బులు చెల్లించామని చెప్పారు. కార్యాలయంలోని మరొకరు 1000 రూపాయలు లంచం తీసుకున్నారన్నారు. డబ్బులు చెల్లించగానే తమ భార్యల పేరుపై ఆ అధికారి గిఫ్ట్ డిడ్ చేశారన్నారు. ఈనెల 25న తమ తండ్రి నుంచి సంక్రమించిన వ్యవసాయ భూమి కోసం వారసత్వం స్లాట్ బుక్ చేస్తే తిరిగి సాయంత్రం 4 గంటల వరకు ఆ అధికారి బయట వెయిట్ చేయించారన్నారు.ఎండలో గంటల తరబడి వేచి చూసి? ఓపిక లేక చివరికి ఆ అధికారిని కలిస్తే రూ.10 వేలు డిమాండ్ చేశారని చెప్పారు. లంచంగా రూ. 10 వేలు ఇవ్వడానికి ఒప్పుకోవడంతో వారసత్వం కింద రిజిస్ట్రేషన్ చేశారన్నారు. తమ వద్ద ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ ఉన్న ఇబ్బందులకు గురిచేసి డబ్బులు తీసుకొని గిఫ్ట్ డిడ్,వారసత్వ రిజిస్ట్రేషన్ చేశారని వాపోయారు.డబ్బులు ఇస్తేనే పనులు చేసే ఇలాంటి అధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# గెలుపు నీదే

## ఈటెలను హగ్ చేసుకున్న మల్లన్న

**మల్కాజిగిరి,ఏప్రిల్ 26(జనంసాక్షి):** ఈసారి మల్కాజ్ గిరిలో ఈటల రాజేందర్ గెలుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో జరిగిన ఒక కార్యక్రమం లో ఈ ఆసక్తికర పరిణామం జరిగింది. అదే ఫంక్షన్ కు మల్కాజ్ గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కూడా హాజరయ్యారు. అలా ఆ ఫంక్షన్ లో మల్లారెడ్డి, ఈటల రాజేందర్ కలుసుకున్నారు. ఆప్యాయంగా ఒకరితో మరొకరు ఫోటో దిగారు. అడిగి మరీ ఈటలతో ఫోటో దిగారు.. మల్లారెడ్డి. మల్కాజ్ గిరిలో ఈసారి నువ్వే గెలుస్తున్నవ్ అన్నా.. అంటూ మాట్లాడారు. ‘మల్కాజిగిరిలో ఇంకెవరు గెలుస్తారు. నువ్వే గెలుస్తున్నవ్‘ అంటూ ఈటల రాజేందర్ ను గట్టిగా హత్తుకున్నారు. ఈ పరిణామం బీఆర్ఎస్ వర్గాలను షాక్ కు గురి చేసినట్లు అయింది. ఓవైపు పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు కోసం బీఆర్ఎస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఉంది. స్వయంగా కేసీఆర్ రంగంలోకి దిగి రోడ్ షోల ద్వారా జనాల్లోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్ అత్యధిక ఓట్లు సాధించుకోవడం కోసం కష్టపడుతుంటే.. ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈటల రాజేందర్ తో ఇలా వ్యవహరించడం చర్చనీయాంశం అవుతోంది. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలోనే మల్లారెడ్డి, ఆయన అల్లుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఈ పరిణామం బీఆర్ఎస్ వర్గాలను షాక్ కు గురి చేసినట్లు అయింది. ఓవైపు పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు కోసం బీఆర్ఎస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఉంది. స్వయంగా కేసీఆర్ రంగంలోకి దిగి రోడ్ షోల ద్వారా జనాల్లోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్ అత్యధిక ఓట్లు సాధించుకోవడం కోసం కష్టపడుతుంటే.. ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈటల రాజేందర్ తో ఇలా వ్యవహరించడం చర్చనీయాంశం అవుతోంది. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలోనే మల్లారెడ్డి, ఆయన అల్లుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మల్కాజ్ గిరిలో మొతం ఏడు సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంది. అలాంటి చోట బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుస్తారని స్వయంగా మల్లారెడ్డి బహిరంగంగా ప్రకటించడం చర్చనీయాంశమైంది.

# ప్రజలకు నిస్వార్థంగా పనిచేసేది కాంగ్రెస్ పార్టీ

## పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ త్రివేణి గంగాధర్



**ఆర్మూర్, ఏప్రిల్ 26 (జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజలకు సమన్యాయం చేస్తూ,ఆరు గ్యారంటీల అమలుకు సుసాధ్యం చేస్తుందని ఆర్మూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ త్రివేణి గంగాధర్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీకి బీఫామ్ గా పని చేస్తుందని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపత్రి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మీడియాతో తెలిపారు.వారు మాట్లాడుతూ బాజిరెడ్డి గోవర్ధన్ తన స్వార్థ రాజకీయాల కోసం ఏ పార్టీలో ఉన్న కార్యకర్తలను వాడుకోవడం తప్ప ఎటువంటి మేలు జరగదని చెప్పారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ లీడర్లకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.సీఎం కేసీఆర్ చేసిన తప్పులను సరిదిద్దుతూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లతో ప్రజలకు మరింత చేరు అవుతుందని ఆయన తెలిపారు.ఎంపీ ధర్మపురి అరవింద్ ఐదేళ్ల పాలనలో చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు.పసుపు బోర్డు,నిజాం షుగర్ ఫ్యాక్టరీ లాంటి హామీలు ఒక్కటి నెరవేర్చలేదని దుయ్య బట్టారు.కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్ష వల్లే అరవింద్ వారి కుటుంబం ఈ స్థాయిలో ఉందని అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, నిజామాబాద్ అభివృద్ధి పథంలో నడవాలంటే అభ్యర్థి తా జీవన్‌రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పెర్కిట్ సొసైటీ డైరెక్టర్ మానేటి లింబాద్రి,పిప్రీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాయన్న,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అరుణ్ కుమార్ లు ఉన్నారు.

## జడ్చర్లలో కెసిఆర్‌కు మహిళల హారతి

**జనంసాక్షి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జడ్చర్లలో ఘన స్వాగతం లభించింది. కేసీఆర్ జడ్చర్లకు చేరుకోగానే స్థానిక మహిళలు హారతిపట్టి స్వాగతించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం ఈ నెల 24 నుంచి కేసీఆర్ 17 రోజుల బస్సుయాత్రకు శ్రీకారం చుట్టారు. అం దులో భాగంగా ఇవాళ ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. కొద్దిసేపటి క్రితమే జిల్లాలోని జడ్చర్లకు చేరుకున్న ఆయన.. అప్పనపల్లి, ఏనుగొండ మీదుగా గడియారం కూడలికి చేరుకుంటారు. గడియారం కూడలిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. కేసీఆర్ 17రోజులపాటు రాష్ట్రంలో పర్యటించి 12 లోకసభ నియోజకవర్గాల పరిధిలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల పరిధిలోని రైతులు, వివిధ వర్గాల ప్రజలతో మమేకం కానున్నారు.

# అసెంబ్లీకి వచ్చే దమ్మెక్కడిది

## రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి యాత్రలా

**జనంసాక్షి:** అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేని కెసిఆర్, దొడ్డిదారిన యాత్రలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. అప్పులతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కెసిఆర్‌కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గట్టి గుణపాఠం చెప్పాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్నే కాదు.. తన సొంత నియోజకవర్గం గజ్వేల్‌ను సైతం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అభివద్ధి చేయలేదని.. అందుకే ఆయన్ని ప్రజలు ఇంటికి పంపించారని మంత్రి కొండా సురేఖ వ్యంగ్యంగా అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా దౌలాపూర్ గ్రామంలో శిలా ప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవానికి కొండా సురేఖతోపాటు నీలం మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... అసెంబ్లీకి వచ్చి కేసీఆర్ మాట్లాడరని.. కానీ ఆయన దొడ్డి దారిలో రైతులను కలుస్తున్నారని మండిపడ్డారు. కేసీఅర్ తెలివి తక్కువ రాజకీయాలు చేస్తూ.. ఓడిపోయిన ఫ్రస్టేషన్‌లో అర్థం కాకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో బిఅర్ఎస్ పార్టీకి పట్టిన గతే దేశంలో బిజెపికి పడుతుందని జోస్యం చెప్పారు.దేవుణ్ణి చూపిస్తూ ఓట్లు అడిగే సంస్కృతి బిజెపి పార్టీ నుండే ప్రారంభమైందని గుర్తు చేశారు. దేవుళ్ళను అడ్డుపెట్టి బిజెపి రాజకీయాలు చేయడం తాను తొలిసారిగా చూస్తున్నానన్నారు. బాల రాముణ్ణి పక్కన సీతా దేవి లేకుండా మోడీ అయోధ్య ఆలయాన్ని నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇది దేశానికే అరిష్టమనే విషయం ఆయనకు అర్థమైందని కొండా సురేఖ పేర్కొన్నారు. తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది లేదని సురేఖ విమర్శించారు. మెదక్ లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేది గజ్వేల్ నియోజకవర్గంలో మాత్రమేనని ఈ సందర్బంగా కొండా సురేఖ స్పష్టం చేశారు.

# కేసీఆర్ నియమించిన బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

## మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

**జనంసాక్షి:** రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల వేళ అధికార ప్రతిపక్ష నాయకులు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ నియమించిన బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హిందు సంస్కారం తెలియని వ్యక్తి కిషన్ రెడ్డి అన్నారు. ఇక్కడి వాళ్ళను చేసుకున్నాక.. సోనియాగాంధీ ఇక్కడి మనిషి అయ్యిందన్నారు. దేశ సంస్కారం తెలియని వ్యక్తి కేంద్ర మంత్రి అవ్వడం అవమనకరమని దుయ్యబట్టారు. మొదటి దశ ఎన్నికల తర్వాత ప్రధాని హెూదాలో ఉన్న ఆయన గౌరవం లేకుండా మట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గుడిలో ఉండే దేవుణ్ణి రోడ్డు మీదకు తెచ్చారన్నారు. కిషన్ రెడ్డిని హనుమాన్ చాలీసా చూడకుండా చదవమని చెప్పారు. పదేళ్లు పని చేయించుకుని సిరిసిల్ల చేనేతలకు డబ్బులు ఇవ్వలేదని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల పాపంతోనే చేనేతలు ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులు ఇచ్చామని తెలిపారు. పాత బకాయిలు మేము ఇస్తున్నాం.. పైగా మమ్మల్ని ప్రశ్నిస్తున్నారన్నారు.నేతన్నల పట్ల తమకు సానుభూతి ఉందని పేర్కొన్నారు. ధైర్యం ఇవ్వాల్సింది పోయి.. బీఆర్ఎస్ నేతన్నలను ఆత్మహత్యలకు ప్రోత్సహిస్తుందని విమర్శించారు. హాస్టల్ పిల్లలకు అవసరం అయ్యే అన్ని వస్త్రాలు తామే కొంటామని.. విద్యార్థులు అధైర్య పడొద్దని స్పష్టం చేశారు. వస్త్ర రంగంపై జీఎస్టీ వేసింది బీజేపీ కాదా.? బండి సంజయ్ సమదానం చెప్పాలి.. అని ప్రశ్నించారు.

# న్యాయ రక్షణలో న్యాయవాదుల పాత్ర కీలకం

## బదిలీ సీనియర్ సివిల్ జడ్జి ఆర్.రాజ్‌కుమార్



**గోదావరిఖని, ఏప్రిల్ 26, (జనం సాక్షి) :** పెరుగుతున్నా నేర ప్రపం చంలో న్యాయాన్ని రక్షిం చటం లో. న్యాయ వాదుల పాత్ర కీలకమని బదిలైనా గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి ఆర్ .రాజ్‌కుమార్ అ న్నారు.ఇటీవల సికింద్రాబాద్‌కు బదిలీ అయిన ఆయనకు బార్ అసోసి యేషన్ అధ్వర్యంలో గురువారం రాత్రి అదనపు జిల్లా న్యాయ స్థానం ఆద్వర్యంలో నిర్వహిం చిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. రానున్న రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి న్యాయవాది పెంపొందించు కోవాలన్నారు.16 నెలల పాటు గోదావరిఖనిలో సహకారం అందించిన న్యాయ వాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌ను బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని 2వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ, ఖని ఏ.జి.పి. మేడ చక్రపాణి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్‌ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్,కమిటీ సభ్యులు గుర్రం నారాయణ,రామటెంకి శ్రీనివాస్,గోసిక ప్రకాష్,గుజ్జేటి సత్యనారాయణ,పులిపాక ప్రవీణ్ కుమార్. చెలికల పద్మజ,ఇరుగురాల మహేందర్.దూడపాక లింగస్వామి,భానుకృష్ణ ,వరలక్ష్మి, దామ సంతోష్ , జ్యూడిషియరీ ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు ఆసరి శ్రీనివాస్ తో పాటు సీనియర్,జూనియర్ న్యాయవాదులు ,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు నిర్వహిస్తాం

## కాంగ్రెస్ పార్టీ హామీలు మోసపూరిత హామీలు

## పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కృషిచేయాలి

## పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ఏప్రిల్ 26, (జనంసాక్షి) :** ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు నిర్వహిస్తామని,ప్రతి ఒక్కరు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని.40. 41వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారని విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేసి మాయమాటలు చెప్పుతూ అబద్ధాపు ప్రచారాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆరోపిం చారు.ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయకపోతే ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.ఇప్పటికే రైతు బంధు.. రైతు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రైతులకు సాగునీరు అందక పోవడంతో ఎంతో మంది రైతులు ఆత్మ హత్యలు



చేసుకున్న పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటు చేసుకు న్నాయని పేర్కొన్నారు.మరోసారి బీఆర్ఎస్ పార్టీ కోసం మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల్లో మంచి స్పందన వస్తోందని అన్నారు. మళ్ళీ కేసీఆర్ వల్లే అభి వృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కనీస అవగాహన లేని అభ్యర్థుల వల్ల పెద్దపల్లి అభివృద్ధి కుంటు పడిపోతుందని తెలిపారు. సింగరేణి కార్మికుడిగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌కి ఒక్క అవకాశం కల్పించాలని ఆయన ప్రజలకు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడవకుండా టార్పలినులు కప్పుకోవాలిచంద్రమోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (జనం సాక్షి)** అకాల వర్షాలు కురిస్తే రైతులు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి, లింగాయపల్లి, రాజంపేట మండలం పొందుర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలతో మాట్లాడారు. రైతులకు సరిపడా టార్పాలిన్లను అందించాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలను ఆదేశించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ వసతి కల్పించాలని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని చెప్పారు. జిల్లాలో 350 దాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటివరకు 290 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 17,810 మంది రైతుల నుంచి 10949 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం విలువ రూ.241.21 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.124.39 కోట్ల రూపాయలు జమ చేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ వెల్లడించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున బాబు, జిల్లా నిత్యానంద్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, రైతులు పాల్గొన్నారు.

# పశువులు, పక్షుల దాహార్తి తీర్చడానికి వివిధ చోట్ల నీటి తొట్లు



**గోదావరిఖని, ఏప్రిల్ 26, (జనంసాక్షి)** : పశువులు, పక్షుల దాహార్తి తీర్చ డానికి నగరంలో వివిధ చోట్ల నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి.హెచ్.శ్రీకాంత్ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో శుక్రవారం పదకొండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్లను ఆయన ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో పశువులు ఎక్కువగా తిరుగాడే ప్రాంతాలను గుర్తించామని తెలిపారు.గుర్తించిన అన్ని ప్రాంతాల్లో దశల వారీగా నీటి తొట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నగర పాలక సంస్థ ట్యాంకర్ల ద్వారా ఈ నీటి తొట్లను నింపుతున్నప్పటికీ స్థానిక ప్రజలు కూడా భాగస్వాములై నిరంతరం నీరు ఉండేలా చూసుకుంటూ సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ఇ చిన్నారావు, డిఇఇ జమీల్, ఎఇ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (జనం సాక్షి)**శుక్రవారం జిల్లాకు వచ్చిన జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గ వ్యయ పరిశీలకులు మోతిలాల్ షెటే ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మలు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను ఇచ్చి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లు, వ్యయ నిర్వహణ కమిటీ, సహాయవ్యయ పరిశీలకులనియామకం, వ్యయ మానిటరింగ్ చేస్తున్న తీరుపై వారికి వివరించారు.

# నిరుపేద పెళ్లికూతురుకు క్వింటల్ బియ్యంఅందించిన




**ముస్తాబాద్ ఏప్రిల్ 26 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం గూడెం వాస్తవ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు మరియు విద్యాసాగర్ రావు గారికి నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్మాట పద్మ కుటుంబ పరిస్థితి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమటి రాజమల్లు తెలియజేయగా చిప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్మట పద్మ క్రీస్తుశేషులు చంద్రయ్య కూతురు వివాహము నాగరాణి వివాహము ఉన్నందున ఒక క్వింటల్ సన్న బియ్యం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు సురేష్ ప్రభాకర్ రాజయ్య దేవయ్య పాల్గొన్నారు నిరుపేద లబ్ధిదారులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు గార్లకు ధన్యవాదాలు తెలిపారు

# జడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శలు

**జనంసాక్షి, కమాన్ పూర్ :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో తన్నీరు అనురాధ, తోట రవి, కటకం రాజలింగు లు ఇటీవల మరణించగ వారి చిత్ర పటాలకు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాలను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల ప్రజాప్రతినిధులు



**ముస్తాబాద్ ఏప్రిల్ 26 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండలంగూడెం గ్రామానికి చెందిన సూర్య రిపోర్టర్ కొమ్ము మహేష్ బాబు దుబ్బాక లో వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వది ంచిన .బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వ కుంట్ల గోపా ల్ రావు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య .నుతన వధూవరులను ఆశీర్వదించారు

## పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పించాలి



**పెద్దపల్లి, ఏప్రిల్ 26(జనంసాక్షి) :** పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌలభ్యం నిమిత్తం అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ల క్యూ లైన్ వద్ద కూడా టెంట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, ఓటర్ క్యూ లైన్లలో కూడా త్రాగునీరు అందుబాటులో ఉండాలని, పోలింగ్ కేంద్రంలో టాయిలెట్, కరెంట్, త్రాగునీరు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్ ఆర్ ఐ నవీన్ రావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి వంశీ గెలుపు కు కృషి



**పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ జిల్లా ఆనంద్ కోరారు . పెద్దపల్లి జిల్లా కేంద్రం లో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు కొమ్ము అభిలాష్ అధ్యక్షతన జిల్లా, నియోజకవర్గ, మండల ఎన్ ఎస్ యూ ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ జిల్లా ఆనంద్ హాజరయ్యారు. విద్యార్థుల పక్షాన ఎల్లప్పుడూ ఎన్ ఎస్ యూ ఐ పోరాడుతుందని, యువత రాజకీయాల్లోకి రావాలని రాజకీయాల్లోకి రావాలనుకునె యువతకు ఎన్ ఎస్ యూ ఐ తొలి పెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి భరత్ కుమార్, పెనుకొండ ప్రణయ్, ఈగ ప్రశాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శులు యమ అనిల్ కుమార్, సాయి కుమార్ జిల్లా సెక్రటరీ మదాసి శ్రవణ్ రాజ్ మరియు పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కోదాది ప్రశాంత్ రాజ్ పాల్గొన్నారు.

## కలెక్టర్ కు ఆటో జె ఏ సి వినతి పత్రం



**పెద్దపల్లి,ఏప్రిల్ఀ 26(జనంసాక్షి) :** ఆటో యూనియన్స్ రాష్ట్ర జె ఏ సి కమిటి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు ఆటో సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగినది. 8000 వేల రూపాయల ఇన్సూరెన్స్ ను 1000 రూపాయలకు తగ్గించాలి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందజేయాలి. ప్రభుత్వం సంవత్సరానికి ఇచ్చే 12 వేల రూపాయలను నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాల్సిందిగా కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు,మాతంగి శివరాజ్,కాంపెల్లి శ్రీనివాస్, కాజీపేట రాజయ్య,మట్టనరసయ్య,అంబాలశంకర్,అల్లంకిశంకర్,సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి గా గడ్డం మారుతి



పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనంసాక్షి) : అంబేద్కర్ ఆశయాలతో ఆశీస్సులతో పార్లమెంట్ ఎంపీ భవిష్యత్ తరాల భావి భారత పౌరులుగా బాగుకోసం పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం మారుతి నామినేషన్ వేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ . ఏడు నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో బడుగు బల హీన వర్గాల బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ మరియు ఏడు నియోజకవర్గాల దళిత సోదరులందరికీ దళిత బంధు వచ్చేలా పార్లమెంట్లో కొట్లాడుతా అన్ని సవాళ్లు చేస్తున్నా మరియు అసెంబ్లీ సచివాలయం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన దీక్షలు చేపడతాం అన్నారు. నా ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తా ఓ నా దళిత సోదరులారా మరియు ఉప కులాల ప్రజలారా ఇంతవరకు ఇప్పటికైనా సరైన నాయకున్ని ఎన్నుకొని ఎంపీగా గెలిపించుకోండి అని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్

**పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనంసాక్షి) :** జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుర్రం పద్మ- కీర్తిశేషులు మల్లయ్య కుమారుడు గుర్రం రమేష్ రిసిప్షన్ వేడుకల్లో పాల్గొని, అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపినమాజీ పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఈ కార్యక్రమంలో కంకణాల జ్యోతిబస్,బొజ్జ కనకయ్య, పల్లె సురేష్ గౌడ్, వెంకటేష్, గుర్రం రాజకుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ పూర్తి

### కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

### ఎన్నికల పరిశీలకులతో కలిసి రెండవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనంసాక్షి) :** జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే. అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుండి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి రెవెన్యూ జిల్లాలో మొత్తం 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలను, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 160 పోలింగ్ కేంద్రాలకు 188 పోలింగ్ బృందాలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ధర్మారం మండలంలో ఉన్న 53 పోలింగ్ కేంద్రాలకు 62 మంది పోలింగ్ బృందాలను పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్ , బి.గంగయ్య, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్, డీఈవో మాధవి, ఎన్ఐసి ఉపసంచాలకులు అనిల్, సిబ్బంది అజీమ్, ఈడియం కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి హటావో దేశ్ కు బచావో

### కాంగ్రెస్ కు మద్దతుగా సిపిఐ పార్టీ

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనంసాక్షి) :** బిజెపి హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో మతతత్వ పార్టీ బిజెపిని బొంద పెట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రుచి గ్రాండ్ హెూటల్ లో పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన పెద్దపెల్లి నియోజకవర్గ పార్లమెంటరీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం నియంతత్వ పోకడలతో పదేళ్లు పరిపాలించి దేశాన్ని భ్రష్టు పట్టించిందని, కార్పొరేట్ సంస్థల చేతిలో మోదీ ప్రభుత్వం కీలుబొమ్మగా మారిందని, రాజస్థాన్ ఎన్నికల సభలో మోదీ వాడిన భాషతో దేశం అల్లకల్లోలం అవుతుందని, కాబట్టి రానున్న ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం ఓటు ద్వారా చెప్పి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. అనంతరం చెన్నూరు శాసనసభ్యులు మాజీ ఎంపీ గడ్డం వివేక్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు , సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు కలవైన శంకర్, సిపిఐ జిల్లా కరీంనగర్ కార్యదర్శి వెంకట స్వామి లతో కాంగ్రెస్ పార్టీ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని,నుంచి వెలివేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కరమైన శంకర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందంలో మాట్లాడుతూ దేశంలో ఓవైపు ధరలు, మరోవైపు నిరుద్యోగం తాండవం చేస్తుందని, నిరుద్యోగ సమస్య పోవాలంటే ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి



**కాల్వశ్రీరాంపూర్,ఓదెల, ఏప్రిల్ 26(జనంసాక్షి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడారు. రైతులు దానికి అనుగుణంగా 17 శాతం తేమ లోపల, చెత్త, తాళ్ళు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన 19 లక్షల 78 వేల 130 రూపాయల్లో, 7 లక్షల 45 వేల 500 రూపాయలు విడుదల



**పెద్దపల్లి,ఏప్రిల్ 26(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా పరిధిలో తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన 19 లక్షల 78 వేల 130 రూపాయల్లో, 7 లక్షల 45 వేల 500 రూపాయలు విడు దల చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 19 లక్షల 78 వేల 130 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి,7 లక్షల 45 వేల 500 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 12 లక్షల 32 వేల 630 రూపాయల నగదు విడుదల చేయలేదని స్పందిస్తున్నా మని, సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు పది హేడు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 86 ఫిర్యాదులుజిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.